***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# - వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : జూలై 15, 2017.

వామపక్ష పార్టీల సమావేశం ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయంలో ఫార్వర్డ్‌బ్లాక్ నాయకులు పి.వి.సుందరరామరాజు అధ్యక్షతన జరిగింది.

సమావేశం ఈ క్రింది తీర్మానాలు చేసింది.

(1) రాష్ట్రంలో వివిధ జిల్లాలలో దళితులపై రకరకాల రూపాలలో జరుగుతున్న దాడులను, కులవివక్షను, భూములనుండి తొలగించడాన్ని ఖండిస్తూ ఈ నెల 30వ తేదీన విజయవాడలో రాష్ట్ర సదస్సును నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

(2) పశ్చిమగోదావరి జిల్లా గరిగపర్రులో దళితులపై గత మూడు నెలలుగా సాగుతున్న సాంఘిక బహిష్కరణను వెంటనే ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది.

(3) ప్రకాశం జిల్లా పర్చూరు మండలం దేవరాపల్లి తదితర గ్రామాలలో "నీరు – చెట్టు" పేరుతో ప్రభుత్వం అనేక దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూముల నుండి దళితులను తొలగించే ప్రయత్నాలను సమావేశం ఖండించింది. అటువంటి చర్యలను తక్షణమే విరమించుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది.

(4) చిత్తూరు జిల్లాలో "మహాభారతం" పేరుతో సాగే ఉత్సవాలలో దళితుల పట్ల జరిగే వివక్షతను సమావేశం ఖండించింది. జిల్లా యంత్రాంగం ఇటీవల వివిధ సంఘాలతో చేసుకున్న ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేసింది.

(5) దళితులపై దాడులను నిరసిస్తూ 10 వామపక్షాల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాయాలని సమావేశం నిర్ణయించింది.

= అనివార్య కారణాల వలన సమావేశానికి హాజరు కాలేకపోయినా ఆర్.ఎస్.పి. ప్రతినిధులు సమావేశ నిర్ణయాలకు ఆమోదం తెలిపారు.

ఈ సమావేశానికి ఈ క్రింది వారు హాజరయ్యారు.

| | | |
|---|---|---|
| (1) సిపిఐ(యం) | - | పి.మధు, వై.వెంకటేశ్వరరావు |
| (2) సిపిఐ | - | కె.రామకృష్ణ, జల్లి విల్సన్ |
| (3) సిపిఐ(యం.యల్) న్యూడెమోక్రసీ | - | వై.సాంబశివరావు |
| (4) యం.సి.పి.ఐ(యు) | - | యం.వెంకటరెడ్డి, కాటం నాగభూషణం |
| (5) సిపిఐ(యం.యల్) | - | గుర్రం విజయకుమార్, జె.కిషోర్ బాబు |
| (6) సిపిఐ(యం.యల్) లిబరేషన్ | - | డి.హరనాథ్, ఎం.ఈశ్వర్ |
| (7) సిపిఐ(యం.యల్) న్యూడెమోక్రసీ | - | చిట్టిపాటి వెంకటేశ్వర్లు |
| (8) ఫార్వర్డ్ బ్లాక్ | - | పి.వి.సుందరరామరాజు, ఎస్.సుభాష్ చంద్రబోస్ |
| (9) యస్.యు.సి.ఐ(సి) | - | డి.ఎస్.అమరనాథ్, సుధీర్ |

(జె. ప్రభాకర్)

సిపిఐ(యం) ఆఫీసు కార్యదర్శి